
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు
16 డిసెంబర్ 2025 పేజీలు : 08
మంగళవారం

# ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

- అటల్‌జీ విగ్రహాన్ని చూసి పులకరించిపోయిన అందరి మనస్సు
- నాయకుల్ని గెలిపించడంలో మా భాగస్వామ్యం ఎంతో ఉంది
- అటల్ జీకి ప్రధాని పదవి ఊరికే రాలేదు.. అనేక పోరాటాలు చేస్తేనే ఆ స్థాయి ఎదిగారు
- ఆనాడే ఈ దేశానికి అటల్‌జీ ప్రధాని అవుతారని కితాబు ఇచ్చిన జవహర్ లాల్ నెహ్రు
- ఒక్క ఓటుతో ఓటమి చెందిన సహనం కోల్పోని అటల్ జీ
- 1984లో ఎన్టీఆర్‌కి ఆపద వచ్చినప్పుడు అండగా నిలిచిన అటల్‌జీ
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్







**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**


అటల్ జీ విగ్రహాన్ని చూసి అందరి మనస్సు పులకరించి పోతుందంటూ అటల్‌జీ దేశానికి చేసిన సేవలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కొనియాడారు. అటల్ జీ, మోదీ సుపరిపాలన బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌తో కలసి పర్యటిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నగరానికి విచ్చేసిన మాధవ్, సత్యకుమార్‌లు నగరంలోని ముత్తుకూరు గేటు ప్రాంతంలో మాజీ ప్రధాన మంత్రి, భారతరత్న అటల్ బీహారి వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, మాజీ మంత్రులు, ఎంపీలు, బీజేపీ, జనసేన, తెలుదేశం పార్టీ కార్యకర్తలతో కలసి వాజ్‌పేయి విగ్రహావిష్కరణను హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. నాయకుల్ని గెలిపించడంలో మా భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు. అటల్ జీకి ప్రధాని పదవి ఊరికే రాలేదు.. అనేక పోరాటాలు చేస్తేనే ఆ స్థాయి ఎదిగారని ఆయన సేవలను స్మరించుకొంటూ కొనియాడారు. ఆనాడే ఈ దేశానికి అటల్ జీ ప్రదాని అవుతారని కితాబు ఇట్టిన జవహర్ లాల్ నెహ్రు అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక్క ఓటుతో ఓటమి చెందిన సహనం కోల్పోని అటల్ జీ తదనంతరం ఐదు సంవత్సరాలు ఈ దేశానికి ప్రధాని మంత్రిగా సేవలందిస్తూ అనేక సంస్కరణను ప్రవేశపెట్టి దేశ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్నారన్నారు. 1984లో ఎన్టీఆర్‌కి ఆపద వచ్చినప్పుడు అటల్ జీ అండగా



-మిగతా 2లో

## రైతుల కళ్లల్లో ఆనందం చూస్తుంటే
# సంతోషంగా ఉంది

- గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలతో 42ఆర్ మేజర్ డిస్ట్రిబ్యూటరీకి నీటి విడుదల చేసిన మంత్రి
- అపర భగీరథుడు ఆనం అంటూ అన్నదాతల ప్రశంసలు
- కాలువ ద్వారా 10 గ్రామాల్లోని 3వేల ఎకరాలకు సాగునీరు
- రైతులకు అన్నివిధాల చేదోడుగా ఉండడమే తమ ప్రభుత్వ లక్ష్యం : ఆనం



మెట్టప్రాంతమైన ఆత్మకూరు మండలంలోని బీడు భూముల్లో నీళ్లు పారుతుంటే రైతుల కళ్లల్లో ఆనందం చూసి మనసుకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

వివరాలు 06లో

## అమరజీవి పొట్టిశ్రీరాములు
# ఆశయాలు ఆదర్శం

**మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తో కలిసి కలెక్టర్ హిమాన్షు శుక్ల పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. స్వర్గీయ పొట్టిశ్రీరాములు

-మిగతా 2లో

# అమరజీవి పొట్టిశ్రీరాములు ఆశయాలు ఆదర్శం



*(మొదటి పేజీ తరువాయి)*

నెల్లూరు జిల్లా వాసి కావడం గొప్ప విషయం అన్నారు. ఆయన భాషా ప్రయుక్త రాష్ట్రాలకు పితామహుడు అని కొనియాడారు. తల్లి మహాలక్ష్మి తండ్రి గురవయ్యలకు మద్రాసులో జన్మించి ప్రాథమిక విద్యను అభ్యసించారన్నారు. వారి పూర్వీకులు ఉమ్మడి నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో నివసించారన్నారు. తదుపరి ఇంజనీరుగా ముంబైలో విద్యను సానిటరీ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారన్నారు. గాంధీ హితబోధలు, సహచర్యత్వం ఎంతో స్ఫూర్తిగా పొందారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి అసువులు బాసారన్నారు. ఆయన డిసెంబరు 15, 1952వ సంవత్సరంలో పరమపదించారన్నారు. విద్యాభ్యాసం తర్వాత కొంతకాలం రైల్వే శాఖలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారన్నారు. నెల్లూరు వాసి కావడంతో పాటు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటంలో ప్రముఖ పాత్ర పోషించిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తించి నెల్లూరు జిల్లాకు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు పెట్టడం జరిగిందన్నారు. జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా సిఆర్డిఏ పరిధిలో అమరావతి వద్ద 6.8 ఎకరాల విస్తీర్ణంలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని పనులు పూర్తయి కావొచ్చాయని, త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశానికి కృషి చేశారని ఆయన తెలిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు రాష్ట్రం ఏర్పడడానికి కారణము పొట్టి శ్రీరాములేనన్నారు. రాష్ట్రవక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. అమరజీవి త్యాగాన్ని గుర్తుగా నిదర్శనంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతి పరిధిలో 6.8 ఎకరాలు స్థలం కేటాయించి స్మృతి వనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. హరిజనులకు దేవాలయ ప్రవేశాలకై కృషి చేశారని, అదేవిధంగా పేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ.. అమరజీవి త్యాగాన్ని అందరూ గుర్తించాలని ఆయన యొక్క సేవలను మరుపురానివిగా భావించి విలువలతో కూడిన నైతిక జీవితాన్ని అవలంబించాలని సూచించారు. అమరజీవికి గుర్తుగా జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్వలాభం చూసుకోకుండా ప్రజల కోసం పాటుబడిన వ్యక్తి అని కొనియాడారు. నేటి యువతకు ఆయన యొక్క త్యాగానితిని గుర్తించి విలువలను పాటించాలని ఆయన తెలిపారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి తెలుగు రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేసిన వ్యక్తి అన్నారు.

## వెంకటేశ్వరరావు మృతి బాధాకరం

ఇరుకళల పరమేశ్వరీ అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్ సూరిశెట్టి నరేంద్ర తండ్రి సూరిశెట్టి వెంకటేశ్వరరావు అనారోగ్యం కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నగరంలోని కాపువీధిలోని వారి నివాసానికి చేరుకున్నారు. మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. సూరిశెట్టి వెంకటేశ్వర రావు చనిపోవడం చాలా బాధగా ఉందన్నారు.. వారి కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.



## కదం తొక్కిన వైసీపీ శ్రేణులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీ నెల్లూరు జిల్లాలో రికార్డుగా నిలిచింది. కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా భారీ జన సందోహం మధ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ఈ భారీ ర్యాలీ గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున జగన్ అనే నినాదాలు చేయడంతో నగరం దద్దరిల్లింది.















# ఘనంగా అటల్ బీహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

*(మొదటి పేజీ తరువాయి)*

నిలిచారని తిరిగి ఎన్టీఆర్‌కి ముఖ్య మంత్రి పదవి కట్టబెట్టడంలో బీజేపీ కీలకంగా వ్యవహరించిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆనాటి నుంచే తెలుగుదేశం బీజేపీతో బంధం బలంగా బలపడిందన్నారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా వివాహమనేది చేసుకోకుండా ఈ దేశానికి, దేశ ప్రజల కష్టాలు తెలుసుకున్న వ్యక్తిగా ఆయన ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టి శ్యామ్ ప్రసాద్ ముఖర్జి, పండిత్ దినదయాళ్‌జీ ఆశయాలను కొనసాగించిన మహానేతన్నారు. మొట్టమొదటిగా బలరామ్‌పూర్ నుంచి పార్లమెంట్‌లో ఆయన ప్రస్థానం ప్రారంభమైందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించే బాధ్యతలను నేటి ప్రధాని మోడీ భుజాన వేసుకున్నారని అందుకే ఆర్టికల్ 370ని ప్రవేశపెట్టి అటల్ జీకి అంకితం చేశారన్నారు. 1961 గోవాకు విముక్తి కల్పించే సందర్భంలో వాజ్‌పేయి న్యాయకత్వంలో ఆనాడు 19 మంది బీజేపీ కార్యకర్తలను కోల్పోయమన్నారు. జవహర్ లాల్ నెహ్రూ భారత భూగాన్ని చైనా ఆక్రమించిన సమయంలో భారత అంటే మట్టి గడ్డ కాదు భారకత మాత శక్తి అని ఆనాడే నెహ్రూకు పార్లమెంట్లో గుర్తు చేసిన విషయాన్ని తెలిపారు. 1975 ఎమర్జెన్సీలో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అటల్ బీహారి వాజ్ పేయి కాంగ్రెస్ వ్యతిరేక శక్తులందరిని కలుపుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి ప్రతిపక్షలు, ప్రజల మన్ననలను పొందరన్నారు. ఆనాటి బీజేపీ సింబల్ దీపం గుర్తును జనతాలో కలిపారని అయితే జనతా పార్టీలో ఐకమత్యం లేకపోవడంతో 1980 ఏప్రేల్ 6న భారతీయ జనతా పార్టీగా నామకరణం చేసిన ఘనత వాయిపేయ్‌కే దక్కుతుందన్నారు. ఆనాడు బీజేపీకి ఉమ్మడి ఏపిలోని హన్మకొండ, గుజరాత్‌లో ఏకే పాటిల్‌తో రెండు స్థానలే పార్లమెంట్‌లో వున్నప్పటికి నీకు ఇద్దరే మీ స్థానాలు రెండేనంటూ కాంగ్రెస్ పార్టీ అటల్ బీహారి వాజ్‌పేయిని ఎదేవ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ తరువాత 27 పార్టీలతో 1999 అటల్ బీహారి వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టారని ఆయన తెలిపారు. అంతకు ముందు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వెంకయ్య నాయుడు శిష్యుడుగా, ప్రధాన మంత్రి వాజ్ పేయిని అతి దగ్గర చూసిన అదృష్టం తనకు దక్కిందని సాధారణ వ్యక్తి నుంచి అసాధారణ శక్తిగా ఎదిగిన వ్యక్తి అటల్ బీహారి వాజ్ పేయి అని, ఆయన విగ్రహ ఆవిష్కరణలో తాను పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 52 సంవత్సరాలుగా ఎంపీగా, మూడుసార్లు ప్రధానిగా అవినీతి అంటని వ్యక్తి అటల్ జీ దేశానికి ఎన్నలేని సేవలు చేశారన్నారు. ఏడు దశాబ్దాల ప్రజా జీవితంలో నమ్మిన సిద్ధాంతాలను కట్టుబడి పని చేసన వ్యక్తి అటల్ జీ అన్నారు. కాలం రాచిన వ్రాతను మార్చిన వ్యక్తి వాజ్‌పేయి అన్నారు. పనికిలను ఆహార పథకం, గ్రామీణ రోజ్ గారి యోజన, స్వర్ణ చతుర్భుజీతో మద్రాస్, ఢిల్లీ, బొంబాయి, కలకత్తలను కలుపుతూ నాలుగు రోడ్ల నిర్మాణాన్ని రూపకల్పన చేసిన మహెూన్నత వ్యక్తి అటల్ బీహారి వాజ్ పేయి అన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, ప్రశాంతి రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష రెడ్డిలు మాజీ ప్రధాని అటల్ బీహారి వాయ్ పేయి దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన విగ్రహ ఆవిష్కరణలో పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డిలు అటల్ బీహారి వాజ్ పేయి కలసిన సందర్భాలాను గుర్తు చేశారు. వాజ్ పేయి విగ్రహ ప్రాంతాన్ని వాజ్ పేయి సర్కిల్‌గా నామకరణం చేయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాదవ్ రామనారాయణ రెడ్డిని కోరగా, అందుకు స్పంచిన ఆయన సీఎంతో కలసి మాట్లాడి ఈ ప్రాంతాన్ని అటల్ బీహారి వాజ్ పేయి సర్కిల్‌గా నామకరణం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

అనంతరం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలకు వాజ్‌పేయి చిన్న కాంస్య విగ్రహాలను వారికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు శీపా రెడ్డి వంశీదర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ విగ్రహావిష్కరణలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ఎంపీ ఎమ్మెల్యేలు, నేతలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాగోతు రమేష్ నాయుడు, సురేంద్ర రెడ్డి, వాకాటి నారాయన రెడ్డి, భరత్‌కుమార్ యాదవ్, దువ్వూరు రాధాకృష్ణరెడ్డి, ఆంజనేయ రెడ్డి, కందుకూరి సత్యనారాయణ, బీజేపీ, టిడిపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో సీఐటీయు జెండా ఆవిష్కరణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సీఐటీయు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరుగుతున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం 15-12-25 నెల్లూరు రూరల్ ప్రాంతంలోని 29 డివిజన్ గాంధీనగర్ ఆర్టీసీ ఆటో స్టాండ్ ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ రీజనల్ ఆఫీస్ వద్ద బొల్లినేని సెంటర్ టీటీడీ సెంటర్, విఆర్‌సి, ముత్తుకూరు బస్టాండ్, డైకాస్ రోడ్, అపోలో సెంటర్ కార్మికులు ఇంటి పైన జెండాలు ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సీఐటీయు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్, కార్యదర్శి కే.పెంచల నరసయ్య, ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్ మాట్లాడుతూ.. విశాఖపట్నంలో జరిగే అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని ఈరోజు నెల్లూరు రూరల్‌లోని ఆటో స్టాండ్‌లలో మున్సిపల్ మాస్టర్ కేంద్రాల వద్ద ఏరియాలలో డివిజన్లలో సీఐటీయు జెండాలు వాడవాడల ఎగరేయడం జరిగింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్స్‌గా చేయడం కార్మికులకు అన్యాయం చేయడమే సమ్మె చేసే హక్కు కనీస వేతనాల హక్కు బీరసారాల హక్కు యూనియన్ పట్టుకునే హక్కు ప్రభుత్వాలు కాలురాస్తున్నాయన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్మికులందరూ ఐక్యంగా ఉండి ఐక్యత పోరాటాల ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. విశాఖపట్నంలో అఖిలభారత మహాసభల సందర్భంగా జనవరి 4వ తేదీ భారీ ప్రదర్శన జరుగుతుంది. కావున కార్మికులు కుటుంబ సమేతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఖాజావలి, ఆర్ఎం సునీల్, జి.శ్రీనివాసులు, కే.సామ్సన్, లవన్ కుమార్, పెంచలయ్య, మాలకొండయ్య, గయాజ్, దేశ మూర్తి, జావీద్, నజీర్, షేక్ ఖలీల్, షాన్వాద్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి : మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు ఆదర్శ గాందేయవాది అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి అని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరజీవి పొట్టి శ్రీరాములు మద్రాసు నగరంలో బులుసు సాంబమూర్తి నివాసంలో 1952 అక్టోబర్ 19వ తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 56 రోజులు తర్వాత 15-12-1952న అమరులైనారు అమరజీవి పొట్టి శ్రీరాములు అలుపెరగని సంఘ సేవకుడు ఆదర్శ గాందేయ వాది 1942 స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన గొప్ప త్యాగశీలి అని తెలిపినారు అమరజీవి సంఘ సేవకుడిగా సంఘసంస్కరణ కోసం దళితులను దేవాలయాల్లోకి ప్రవేశించడానికి అనేక సాంఘిక ఉద్యమాలలో పాల్గొని ప్రజలను మేల్కొల్పిన చైతన్య శీలి అలాగే గాంధీజీ సిద్ధాంతాలపై నమ్మకంతో హింస మార్గంలో పోరాడి అశువులు బాశారు. ఆనాటి దేశ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ స్పందించి భాషా ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయటానికి సమతించి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయటానికి నాంది పలికారు. ఆంధ్రుల కోసం అనేక ఉద్యమాలు చేసి నిరాడంబరంగా జీవించి నిరాడంబరగా జీవించిన ధన్యజీవి అలాంటి మహనీయునికి అమరజీవికి భారత ప్రభుత్వం భారతరత్న అందజేసి తెలుగు వారి ప్రతిష్టను దేశం నలుమూలల పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. తెలుగు భాషను పాలనా భాషగా పటిష్టంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినప్పుడే పొట్టి శ్రీరాములుకు నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని తెలిపారు.

## ఏపీజీ ఈఏ కార్యవర్గ ఎన్నికలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు తాలూకా ఏపీజీ ఈఏ యూనిట్ ఎన్నికలు ఈనెల 18వ తేదీన ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి బి.కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. కార్యవర్గ ఎన్నికలతోపాటు సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందన్నారు. వింజమూరు తాలూకా పరిధిలోని కొండాపురం కలిగిరి వింజమూరు మండలాలకు సంబంధించి ఏపీజి ఈఏ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులు సమావేశానికి హాజరు కావాలని కోరారు ప్రజాస్వామ్య ధోరణిలో ప్రతినిధులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. ఈ ఎన్నికలు సహాయ ఎన్నికల అధికారిగా వి.ఫణీంద్రబాబు వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ సభ్యులు ఉన్నారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఆయన చిత్రపటానికి కమిషనర్ ఎం.శ్రీలక్ష్మి పూలమాలలు వేసి సోమవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మేనేజర్ రాజేశ్వరి, ఇంజనీరింగ్ విభాగం ఈఈ శేషగిరిరావు, రెవెన్యూ అధికారి సమద్, అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్



**రాపూరు, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే క్రమంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో రాపూరు మండల శాఖ అధికారులు సోమవారం పాల్గొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో జిపిఆర్ఎస్ కార్యక్రమాన్ని తహసీల్దారు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన అనేక వివిధ రకాల ఫిర్యాదులను తాసిల్దారు లక్ష్మీనారాయణ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.9.18 కోట్ల నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ డీఈఈ సీహెచ్ మణికుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దుత్తలూరు మండలం నర్రవాడ-కొత్తపేట రూ.2.95కోట్లు, సీతారామ పురం మండలం అయ్యవారిపల్లి-దేవిశెట్టిపల్లి రూ.1.05కోట్లు, వింజమూరు మండలం రావిపాడు అప్రోచ్ రోడ్డుకు రూ.88లక్షలు, కొండాపురం మండలం నేకునంపేట-ఇస్కపాళెంకు రూ.3.85 కోట్ల చొప్పున నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి శ్రీ పొట్టిశ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా కావలి ట్రంకు రోడ్డు కూడలిలో ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగు ప్రజల హక్కుల కోసం తన ప్రణాళి సైతం అర్పించిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన చేసిన త్యాగం వల్లనే ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధ్యమైందని మరొకసారి గుర్తు చేశారు. ఆయన అడుగుజాడల్లో ఆయన స్ఫూర్తితో యువత ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధిగా
## నాటారి నాగేంద్రబాబుకు అవకాశం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీస్సులతో సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా తాను నియామకం అయినట్లు బ్రహ్మ దేవి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు నాటారి నాగేంద్రబాబు సోమవారం తెలిపారు. నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, ఐ టీడీపీ అధ్యక్షుడు సతీష్ నాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నన్నం దీనయ్య సంయుక్త సహకారంతో ఈ పదవి లభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు వీళ్ళందరికీ సంపూర్ణంగా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నామని టీడీపీ అధికార ప్రతినిధి నాటారి తెలియజేశారు. సుదీర్ఘ టీడీపీ ప్రయాణంలో పార్టీ గుర్తించి నియోజకవర్గ స్థాయిలో సేవ చేసేందుకు అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతిపక్షంలో ఎంతో పోరాటం చేశామని ఆయన గుర్తు చేశారు.

## ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ హమీద్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో ప్రజా విజ్ఞప్తుల రోజు నిర్వహించాలని వారు సూచించినట్లు తెలిపారు. అందులో భాగంగా మొదటగా కాటేపల్లి పంచాయతీని ఎన్నుకున్నామన్నారు. ఈ వారం కాటేపల్లి పంచాయతీలో ఉన్న సచివాలయంలో స్థానిక తాసిల్దార్ నుండి క్రింది సాయి విఆర్ఓ వరకు ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటారని రెవిన్యూ పరంగా ఎటువంటి అర్జీలు ఉన్న సంబంధిత డాక్యుమెంట్లతో అర్జీలు ఇవ్వాలని తెలియజేశారు. డాక్యుమెంట్లు వెరిఫికేషన్ గాని, పరిష్కారానికి గాని త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. ఇక్కడ నుండి జిల్లా కార్యానికి వెళ్లి ఫిర్యాదు ఇచ్చే కన్నా మీ గ్రామంలో వరుసగా నాలుగు వారాలపాటు ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. కనుక సమస్యలు ఉన్నవారు ఈ సదావకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## బాధ్యతగా వంద రోజుల ప్రణాళిక పూర్తి చేయాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని నిర్వహిస్తున్న వంద రోజుల ప్రణాళికను ఉపాధ్యాయులు బాధ్యతగా పూర్తి చేయాలని ఎంఈవో-1 టీ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గడ్డంవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను సం దర్శించారు. ఈ సందర్భంగా సైన్స్ రెమిడియల్ తరగతులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రోన్ సాంకేతికతపై వారం రోజుల శిక్షణ ప్రారంభం

● ప్రయోగాత్మక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి ● వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో డ్రోన్ సాంకేతికత అంశంపై నిర్వహిస్తున్న వారం రోజుల జాతీయ స్థాయి కార్యశిక్షణ సోమవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యశిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక యుగంలో డ్రోన్ సాంకేతికత ప్రాధాన్యత వేగంగా పెరుగుతోందని తెలిపారు. డ్రోన్‌ల వినియోగం వ్యవసాయం, రక్షణ రంగం, వైద్య సేవలు, విపత్తుల నిర్వహణ వంటి కీలక రంగాల్లో విస్తరిస్తోందని అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇలాంటి కార్యశిక్షణల ద్వారా ప్రయోగాత్మక జ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. కర్నూలులో ఏర్పాటుకాబోయే డ్రోన్ నగరాన్ని దృష్టిలో పెట్టుకొని, అందులోని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా నైపుణ్యవంతులైన మానవ వనరులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో డ్రోన్‌లు, సమాచార-వస్తు అనుసంధాన సాంకేతికత విభాగాల్లో స్నాతకోత్తర విద్యా కోర్సులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైస్ ఛాన్సలర్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఆండే ప్రసాద్ మాట్లాడుతూ, పాఠ్యప్రణాళిక రూపకల్పన, ప్రయోగశాలల ఏర్పాటు కోసం కర్నూలులోని భారతీయ సమాచార సాంకేతికత, రూపకల్పన మరియు తయారీ సంస్థ సహకారంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే డ్రోన్‌లు, సమాచార-వస్తు అనుసంధాన సాంకేతికతలో కొత్త స్నాతకోత్తర కోర్సును ప్రారంభించేందుకు విశ్వవిద్యాలయం సిద్ధమవుతోందని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చిన డాక్టర్ కె. కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. డ్రోన్ సాంకేతికతలో జరుగుతున్న పరిశోధనలు దేశ భద్రత, వ్యవసాయ ఆధునికీకరణ, స్మార్ట్ నగరాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. పంటల ఆరోగ్య విశ్లేషణ, నీటి వనరుల పటాల తయారీ, ట్రాఫిక్ పర్యవేక్షణ, సరిహద్దుల నిఘా వంటి పనులను తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో నిర్వహించవచ్చని పేర్కొన్నారు. డ్రోన్ హార్డ్‌వేర్ రూపకల్పన, ఎంబెడెడ్ వ్యవస్థలు, సమాచార మార్పిడి విధానాల్లో నైపుణ్యం సాధిస్తే పరిశ్రమల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. డ్రోన్ వినియోగంలో భద్రతా నియమాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు, విమాన అనుమతులు, నిషేధిత ఎగురుజోన్‌లపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని సూచించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతపై కంప్యూటర్ సైన్స్ విభాగం ఇలాంటి కార్యశిక్షణను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. కార్యశిక్షణ నిర్వాహకుడు ఆచార్య అందే ప్రసాద్ మాట్లాడుతూ.. వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో డ్రోన్‌ల తయారీ విధానం, యాంత్రిక నిర్మాణం, విమాన నియంత్రణ ప్రోగ్రామింగ్, సెన్సార్‌ల పనితీరు, డ్రోన్ నియంత్రణలో కోడింగ్ ప్రాముఖ్యత వంటి అంశాలపై నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.నాగరాజు, డాక్టర్ యం. నరేష్ బాబు, డాక్టర్ రవికుమార్ మండవ, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, సహ నిర్వాహకులు, వివిధ విభాగాల డీన్‌లు, అధ్యాపకులు, వివిధ కళాశాలల విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు కలిపి సుమారు వంద మంది పాల్గొన్నారు.

# పెంచలయ్య కుటుంబానికి లక్ష ఆర్థికసాయం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో గంజాయి మాఫియా చేతిలో అమానుష హత్యకు గురైన కామ్రేడ్ పెంచలయ్యకు టౌన్ హాల్లో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా మారుమూల ప్రాంతాల్లో కూడా వ్యాపించిందని, గంజాయి వ్యతిరేకంగా పోరాడితే మృత్యువాత పడతారని సమాజానికి గంజాయి మాఫియా పెను సవాళ్లు విసిరారని, దీనిని అరికట్టాల్సిన ప్రభుత్వము చేతకానితనం స్పష్టంగా కనిపిస్తుందని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. అదేవిధంగా కొంతమంది రాజకీయ ముసుగులో ప్రేరేపిస్తున్నారని వారి అండదండలతో పెడలర్స్ రెచ్చిపోతున్నారని వారి ఆట కట్టించాల్సిన పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తుందని అటువంటి డ్రగ్ మాఫియాను కూకటి వేళ్ళతో వేరు వేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు. అనంతరం హత్యకు గురైన పెంచలయ్య కుటుంబాని ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ తరఫున లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. రాబోయే రోజుల్లో గంజాయి నిరోధించేందుకు చేసే ప్రజా ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అన్ని మిత్రపక్షాలతో కలిసి ఉద్యమిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం, సిపిఎం జాతీయ నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలం రమేష్, సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కే సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో మెరిసిన ఇన్ఫాంట్ జీసస్ విద్యార్థులు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోనీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో బి.మనో హర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అపస్మా మెగా స్పోర్ట్స్ మీట్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించింది ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో వింజమూరులోని ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాల విద్యార్థులు ఆణిముత్యాల్లా మెరిశారు బాలికల విభాగం బాలుర విభాగాలలోవిజేతలుగా నిలిచారు. ఈ విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ ఎస్‌ఐ జాక్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో నైపుణ్యంతో క్రీడలను ఆసక్తిగా అభివృద్ధి చేసుకుంటూ ఉన్నత శిఖరాలను పొందాలని ఆకాంక్షించారు క్రీడలతోనే మంచి భవిష్యత్తును పొందువచ్చని చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని తెలిపారు కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

### రెవెన్యూ డివిజన్ల విభజనలో
# ఉదయగిరికి తీవ్ర అన్యాయం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రెవెన్యూ డివిజన్ల పునర్విభజనలో ఉదయగిరి నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని యుడిఎఫ్ నేతలు జిల్లా కలెక్టరు హిమాన్ను శుక్లా దృష్టికి తెచ్చారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో జరిగిన ప్రజా విజ్ఞప్తులలో ఉదయగిరి డెవలప్మెంట్ ఫోరం నేతలు రామచంద్రమూర్తి, ఖాజా కలెక్టరును కలిశారు. 8 మండలాలు 100 కి.మీ.ల విస్తీర్ణం గల ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 3.5 లక్షల జనాభా గలిగి వుందని, జిల్లా మాట అటుంచి రెవెన్యూ డివిజను కూడా చేయకపోవడం అన్యాయమే నన్నారు. మరొకమారు మా అభ్యంతరాన్ని దయతో పరిశీలించాలని వారు కలెక్టరును కోరారు. జలదంకి మండలాన్ని బూచి చూపించి మిగిలిన 7 మండలాలకు అన్యాయం చేయడం సరికాదన్నారు. డెల్టా జిల్లాలోని మెట్టమండలాలు అనాదిగా వివక్షకు గురవుతూనే ఉన్నాయన్నారు.

## అమరజీవికి ఘన నివాళులు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం శ్రీపొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా తహసిల్దార్ కే.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అమర జీవికి ఘన నివాళులర్పించారు. ముందుగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టిశ్రీరాములు చేసిన మహోన్నత త్యాగం, చిరస్మరణీయమని తహసిల్దార్ కొనియాడారు. ఆయన ఆత్మబలిదానం వల్లే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధ్యమైందని గుర్తుచేసుకుంటూ, నేటి తరాలు ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటి వెంకటేశ్వర్లు, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఇరుముడులతో పయనమైన అయ్యప్పలు




**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి పుర వీదులు అయ్యప్ప నామ స్మరణలతో మార్మోగాయి. మాల ధారణ స్వాములు సోమవారం ఇరుముడులతో శబరిమల యాత్రకు బయలు దేరారు. జలదంకి గ్రామం అంతా స్వాముల బంధువుల రాకతో పండుగ వాతావరణం నెలకొంది. జలదంకి శివాలయం ఆలయ ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. గురుస్వాములు ఇరుముడులు కట్టగా, ఇరుముడులను నెత్తిన పెట్టుకొని స్వాములంతా పుర వీదులలో నడుచుకుంటూ శివాలయం నుంచీ చెన్నకేశవ స్వామి ఆలయంకి చేరుకున్నారు. చెన్నకేశవ స్వామి, రాజ్యలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని బస్సులలో శబరిమల యాత్రకు బయలు దేరారు.

# చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫిర్యాదుదారులను మాట్లాడించి వారికి తక్షణమే ఉపశమనం కలిగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో 114 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ తెలియజేశారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం జరిగే విధంగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం లో ఎస్బి డిఎస్పి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ టీ. శ్రీనివాసులు రెడ్డి, డిసి ఆర్‌బి సిఐ రామారావు, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, వెల్ఫేర్ ఆర్‌ఐ రాజారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని..

▸▸ఆత్మకూరు పరిధికి చెందిన వ్యక్తికి, వాట్స్ యాప్ ద్వారా పరిచయమై, ఆన్ లైన్ లో బిట్ కాయిన్ ట్రేడింగ్ లో ఇవేస్ట్ చేయడం ద్వారా అధిక నగదు సంపాదించవచ్చుని ఆశ చూపి, 11,65,771/- పెట్టుబడి పెట్టించి, నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని, మోసపోయానని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸▸ఇందుకూరుపేట పరిధికి చెందిన మహిళ, తన ఇద్దరు కుమారులకు ఆస్తి పంపకాలన్నీ సమానంగా చేసినట్లు, తమ నివాసం కొరకు చిన్న ఇంట్లో ఉంటున్నట్లు, తన పెద్ద కుమారుడు కోడలు ఆ ఇంటిని కూడా ఇవ్వాలని ఇంటి నుండి వెళ్లిపోవాలని తనని, తన భర్తను బెదిరిస్తూ మానసికంగా వేధిస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸▸రాపూరు పరిధికి చెందినటువంటి మహిళ యొక్క కుమార్తెకు పెళ్లి చేసినట్లు, గత మూడు నెలల నుండి భర్తతో వివాదాల కారణంతో పుట్టింట్లో ఉన్నట్లు, ఒకటిన్నర నెల క్రితం తన భర్త బాధలు బరించలేక ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయిందని ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.

▸▸కలువాయి పరిధికి చెందినటువంటి వ్యక్తిని, అదే ప్రాంతానికి చెందిన కండె ప్రసాద్ మరి కొంత మంది కలిసి తన పొలం విషయంలో కొట్టి, వేధించినట్లు, గతంలో కేసు నమోదు చేసి ఉన్నట్లు, అయినప్పటికీ తన పొలం సాగుచేసుకోనీకుండా ఇబ్బంది పెడుతున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸▸వెంకటాచల సత్రం పరిధికి చెందినటువంటి మహిళను, తన భర్త అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, తన జీవనాధారం కూడా కష్టంగా ఉందని అదేవిధంగా బిట్రగుంట పరిధికి చెందిన మహిళ యొక్క భర్త మరణాంతరం తన అత్త ఆడపడుచులు కొట్టి ఇంటి నుండి తరిమివేశారని, తనకు ముగ్గురు ఆడపిల్లలని, జీవనాధారం కూడా కష్టంగా ఉందని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

# నవాబుపేట కాలనీలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్




**రాపూరు, మేజర్‌న్యూస్ :** కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ మల్లికార్జున, మోహన్ రావు పర్యవేక్షణలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌ను సోమవారం ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ఈనెల 15 నుండి 21 వరకు సేవా కార్యక్రమాలు జరుగు తాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రారంభం సందర్భంగా ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి శ్రీపొట్టి శ్రీ రాములు వర్ధంతిని పరిష్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థిని విద్యార్థులు సంయుక్తంగా అమరజీవికి ఘననివాళు లు అర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహణపై విద్యార్థులకు సామాజిక సేవ, దాని ఆవశ్యకతను గూర్చి వివరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణ విద్యాభివృద్ధి పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాపూరు సర్పంచ్ జయమ్మ, పంచాయతీ సెక్రటరీ కృష్ణ చైతన్య, స్కూల్ హెడ్మిస్ ప్రమీల, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు విశాఖ పట్నంలో నిర్వహించే సీఐటీయూ అఖిలభారత మహాసభలను విజయ వంతం చేయాలని సీఐ టీయూ నాయకులు కాకు వెంకటయ్య, గడ్డం నాగేశ్వరరావులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సీఐ టీయూ జెండాను ఆవిష్కరించి మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ.. ఐక్య పోరాటం అనే నినాదంతో దేశంలోని అన్ని సమరశీల పోరాటాల్లో సీఐటీయూ అగ్ర భాగాన ఉంద న్నారు. 11 ఏళ్ల నుంచి కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడం దారుణమన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను అమల్లోకి తెచ్చి తీరని అన్యాయం చేసిందన్నారు. దేశంలోని కార్మిక సంఘాలన్నీ ఏకతాటిపైకొచ్చి హక్కుల కోసం పోరాడేందుకు. సహాసభలకు సిద్ధమైందన్నారు. మహాసభలకు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీఐటీయూ నాయకులు ప్రమీల, నాయబ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపొట్టిశ్రీరాములకు ఘన నివాళులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో సోమ వారం అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన వ్యక్తి శ్రీపొట్టి శ్రీరాములన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేశారని, ఆయన్ను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల న్నారు. అలాగే మండలంలోని కృష్ణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు సత్తార్, సీనియర్ ఉపాధ్యయుడు మన్సూర్లు శ్రీపొట్టిశ్రీరాములు, సర్దార్ వల్లభాయ్పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎన్.సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్‌చార్జ్ కమిషనర్‌గా శ్రీలక్ష్మి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ మూడు రోజులపాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశం సందర్శనకు వెళ్లిన కారణంగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ సంపత్ కుమార్ వారి ఆదేశాల మేరకు సెక్రటరీ ఎం.శ్రీలక్ష్మి ఎఫ్ఏసీ కమిషనర్ బాధ్యతలను చేపట్టాలని సోమ వారం ఉత్తర్వులు జారీ చేశారు. నేటి నుంచి బుధవారం వరకు కమిషనర్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశంలో వ్యక్తిగత కారణాల నిమిత్తం పర్యటించనున్నారు.

# అమరజీవికి జనసేన పార్టీ నివాళి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అమరజీవి, ఆంధ్ర జాతి ఆశాజ్యోతి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ గోమతి నగర్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం శ్రీ పొట్టి శ్రీరాములు 58 రోజుల సుదీర్ఘ ఆమరణ నిరాహార దీక్ష చేసి, 1952 డిసెంబర్ 15న తన ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. ఆయన మహోన్నత త్యాగ ఫలితంగానే 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని తెలిపారు. అలాగే, శ్రీ పొట్టి శ్రీరాములు కేవలం రాష్ట్ర సాధనకే పరిమితం కాకుండా, నెల్లూరులోని వేణుగోపాలస్వామి ఆలయంలో దళితులకు ప్రవేశం కల్పించే విషయంలో విజయం సాధించారు. దళితుల (హరిజనుల) ఆలయ ప్రవేశం, హక్కుల కోసం పోరాడిన గొప్ప గాంధేయవాది, సామాజిక సంస్కర్తలి అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, విలువలను ముందుకు తీసుకెళ్లేందుకు జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సుధా మాధవ్, గుర్రం కిషోర్, వర్షాచలం రాజేష్, పవన్ యాదవ్, పేనేటి శ్రీకాంత్, శ్రీను ముదిరాజ్, చంటి తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల కళ్లల్లో ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది

- నీటి విడుదల చేసిన మంత్రి ఆనం
- కాలువ ద్వారా 10 గ్రామాల్లోని 3వేల ఎకరాలకు సాగునీరు
- రైతులకు అన్నివిధాల చేదోడుగా ఉండడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మెట్టప్రాంతమైన ఆత్మకూరు మండలంలోని బీడు భూముల్లో నీళ్లు పారుతుంటే రైతుల కళ్లల్లో ఆనందం చూసి మనసుకు చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు సమీపంలోని వింజమూరు రోడ్డు వద్ద నబ్బీనగరం-రాజవోలు మార్గంలో సోమశిల ఉత్తర కాలువ నుంచి 42 ఆర్ మేజర్ కెనాల్‌కు గంగమ్మతల్లికి జలహారతి ఇచ్చి రైతులతో కలిసి మంత్రి నీటిని విడుదల చేశారు. బీడు భూములను సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు, అభివృద్ధి ప్రదాత ఆనం రుణం తీర్చుకోలేనిదని రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తమ ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. 42ఆర్ మేజర్ కెనాల్‌కు నీటిని విడుదల చేయడం చాలా ఆనందంగా వుందన్నారు. బీడు భూముల్లో నీళ్లు పారుతుంటే అన్నదాతల కళ్లల్లో ఆనందం మనసుకు సంతృప్తినిచ్చిందన్నారు. సోమశిల ఉత్తరకాలువ రెండు జిల్లాలు, 5 నియోజకవర్గాలకు సాగునీటిని అందిస్తుందని చెప్పారు. అనేక అటవీశాఖ భూసేకరణ అడ్డంగులను అధిగమించి 42ఆర్ కెనాల్‌ను తవ్వి నబ్బీనగరం.. రాజవోలు నుంచి దిగువ గ్రామాలకు నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ కెనాల్ నుండి 6 ఉప కాలువల ద్వారా సాగునీరు ప్రవహించడంతో ఆత్మకూరు మండలం 10 గ్రామాల్లోని సుమారు 3వేల ఎకరాల భూములు సస్యశ్యామలం అవుతాయని మంత్రి చెప్పారు. ఈ 42 ఆర్ కెనాల్ కాలువ పొడవు 8.60 కిలోమీటర్లు కాగా కాలువ కెపాసిటీ 43 క్యూసెక్కులుగా మంత్రి వివరించారు. ఆత్మకూరు మండలంలోని బోయిల చిరువెళ్ల, గొల్లపల్లి, నారంపేట, నాగులపాడు, చెర్లోయడవల్లి, రావులకొల్లు, నెల్లూరుపాలెం, ఆత్మకూరు, పేరారెడ్డిపల్లి, అల్లీపురం గ్రామాల్లోని పంటపొలాలకు ఈ జలాలు ప్రవహిస్తాయని చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలోని రాళ్లపాడు వరకు కూడా సోమశిల ఉత్తరకాలువ ప్రవహిస్తుందన్నారు. ఉత్తరకాలువను మరింత అభివృద్ధి చేసి త్వరలోనే 44ఆర్ డిస్ట్రిబ్యూటరీ నుంచి ముస్తాపురం రైతులకు కూడా నీటి అందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ఆనం చెప్పారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా సాగునీటి వ్యవస్థలను పునరుద్ధరించి సాగునీటిని సమృద్ధిగా అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, అనంతరం పదేళ్లు ఎలాంటి పనులు జరగలేదని, మళ్ళీ 18నెలలక్రితం అధికారం చేపట్టిన తాను నాడు నిలిసిన పనులు, కొత్త అభివృద్ధి పనులు చేస్తున్నామని, పట్టుదల, శ్రద్ధతో ప్రణాళికా బద్ధంగా ప్రగతి సాధిస్తామని మంత్రి పేర్కొన్నారు. సీనియర్ తెలుగుదేశం నియోజకవర్గ నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీహరినాయుడు, సోమశిల ఎస్‌ఈ వెంకటరమణారెడ్డి, సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కేశవ్‌చౌదరి, ఆర్డీవో భూమిరెడ్డి పావని, ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్‌డివో పావని,ఆత్మకూరు పట్టణ, మండల టిడిపి అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి, తెలుగుదేశం నాయకులు కాటంరెడ్డి రవీంద్రా రెడ్డి, తాళ్లూరు గిరినాయుడు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు అబ్బూరి రమేష్ నాయుడు, కంచర్ల మాధవి, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, శివకోటా రెడ్డి, మహబూబ్ బాషా, సోమశిల కెనాల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు మెటుకురు కృష్ణారెడ్డి, పూనుగుంట ధనుంజయ, తెలుగుదేశం నాయకులు దావా పెంచలరావు, గార్లపాటి వేణుగోపాల్ నాయుడు, వేమన రామచంద్రనాయుడు, వెలమూరి రంగయ్య నాయుడు, కొనంకి శ్రీనివాసులు నాయుడు, చంద్రా మల్లికార్జున నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గోగిరెడ్డి పెంచలరెడ్డి, కరేటి హాజరత్ రెడ్డి, పెర్నాటి మాల్యాద్రి రెడ్డి, మంతు యానాది రెడ్డి, బీజెపి నాయకుడు కుడుముల సుధాకర్ రెడ్డి,సోమశిల ప్రాజెక్ట్ ఎస్‌ఈ రమణారెడ్డి, ఇరిగేషన్ ఈఈ ఎం.రవి, ఏఈ పరమేశ్వర్, తహశీల్దార్ పి.పద్మజకుమారి, ఎంపిడివో రఫీ ఖాన్, ఇరిగేషన్‌శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నెల్లూరుకు తరలిన వైసీపీ శ్రేణులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆత్మకూరు నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం పెద్దఎత్తున తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను నిరసిస్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన సంగతి అందరికీ విదితమే. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సేకరించిన సంతకాల ప్రతులను వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయానికి పంపిస్తున్న సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో వారు పాల్గొన్నారు. నెల్లూరులోని అంబేద్కర్ బొమ్మ దగ్గర నుంచి విఆర్‌సి సెంటర్ వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ సెక్రటరీ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, యువ నాయకుడు నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఆత్మకూరు జడ్పీటీసీ మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, అనంతసాగరం ఎంపిపి సంపూర్ణమ్మ, డాక్టర్ ఆత్మీయ అనుచరులు, వైసీపీ నాయకులు చిల్లూరు వెంకటేశ్వర్లు, బంక వెంకటేశ్వర్లు రెడ్డి, రహీమ్, కల్పన, పర్వీన్, మాలకొండయ్య, భాస్కర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## హౌసింగ్ చైర్మన్‌ను అభినందించిన నలిశెట్టి



**ఆఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్య తలు స్వీకరించిన కళ్యాణం శివ శ్రీనివాసరావును ఆత్మకూరు నియోజక వర్గ జనసేన కన్వీనర్ నలిశెట్టి శ్రీధర్ సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్ చైర్మన్‌తో ఈ నియోజకవర్గం సమాద్యాలు, పార్టీ బలోపేతం తదితర అంశాలు చర్చించారు.

### సాదా బైనామ భూముల..

## క్రమబద్ధీకరణ గడువు పెంపు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** సాదా బైనామా భూములను క్రమబద్ధీకరణ గడువును డిసెంబర్ 31, 2027 వరకు పొడిగించిందని తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ.. జూన్ 15,2024 ముందు అగ్రిమెంట్ మీద కొనుగోలు చేసిన భూముల్ని క్రమబద్ధీకరించ డానికి స్థానిక సచివాలయంలో డిసెంబర్ 31,2027 వరకు నమోదు చేసుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. నమోదు చేసుకున్న 90 రోజులలో పరిష్కారం ఉంటుందని తెలిపారు. దీనివల్ల తెల్ల కాగితాలపై ఉన్న లావాదేవీలకు పట్టా పొందే అవకాశం రైతులకు లభిస్తుందన్నారు.అలాగే ప్రభుత్వం అందించే రైతు భరోసా, పంట రుణాలు, రైతు బీమా, వంటి పథకాలు వారికి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే చిన్న, సన్న కారు, రైతులకు స్టాప్ రిజిస్టర్ మినహాయించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని సాదా బైనామ భూములున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని ప్రజలకు తహసిల్దార్ సుభద్ర తెలియజేయుట ఏమనగా గ్రామాలలో రెవెన్యూ పరమైన ఇతర సమస్యలు పై శాశ్వత పరిష్కారం చూపించే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సైదాపురం మండలంలో ప్రతి గ్రామమును నాలుగు పర్యాయలు సందర్శించి (వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్) పేరుతో ఆ గ్రామంలోని రెవెన్యూ, ఇతర సంస్థలపై సమీక్ష జరిపి ప్రజల నుండి దరఖాస్తులు సేకరించి త్వరగా పరిష్కారం కొరకు ప్రజల వద్దకే రెవెన్యూ యంత్రాంగాన్ని తీసుకెళ్లాలన్నా బలమైన నూతన దృఢ సంకల్పంతో జిల్లా కలెక్టర్ శ్రీకారం చుట్టడం జరిగిందని మండల మండల తహసిల్దార్ సుభద్ర పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం తహసిల్దార్ సుభద్ర మాట్లాడుతూ.. ఇప్పటికే ఈ కార్యక్రమంకు సంబంధించి మండలంలో ఉన్న రెవెన్యూ గ్రామాలలో ఏ మాసం నందు సమీక్ష కార్యక్రమాలు నిర్వహించబడతాయో తహసిల్దార్ సుభద్ర ఓ షెడ్యూల్ విడుదల చేయడం జరిగింది. ఆయా షెడ్యూల్‌లో భాగంగా సైదా పురం మండలం లో ప్రపథమంగా ఊటుకూరు గ్రామంలో 13, 17, 24, 31 తేదీలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులచే నిర్వహించు గ్రామ సమస్యల పరిష్కార వేదిక నందు ప్రజలందరూ కూడా పాల్గొని ప్రజల యొక్క భూ, ఇతర శాఖలకు సంభందించిన సమస్యల పై దరకాస్తు చేసుకోవాలని, తద్వారా వారి యొక్క సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపగలమని ప్రజలను ఆహ్వానిస్తూ ఈ సదావకాశాన్ని రైతులు, ప్రజ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సుభద్ర తెలిపారు.

# కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కార్మికులకు కనీసం వేతనం 26 వేలు రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్రసాద్ అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ఈ నెలలో జరగనున్న సిఐటియూ మహాసభలు సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో ఏడచోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సుందర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ విశాఖపట్నంలో పెద్ద ఎత్తున జరగబోతుంది. ఈ కార్యక్రమానికి 10 దేశాలనుండి ప్రతినిధులు హాజరవుతున్నారు. దాదాపు 1500 మంది డెలిగేట్స్ పాల్గొంటారు. పెద్ద ఎత్తున మన దేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల నుండి డెలిగేట్స్ వస్తున్నారు. మన ఆల్ ఇండియా మహాసభలు మన రాష్ట్రంలో జరగడం మొట్ట మొదటిసారి జరుగుతుంది. 2014లో రాష్ట్రం విభజన జరిగిన తర్వాత ఇదే మొదటిసారి. పెద్దఎత్తున ప్రతిష్టాత్మకంగా మహాసభలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా కార్మికుల సమస్యలు 26000 వేతనం అమలు చేయాలని, లేబర్ కోడ్‌లను అమలు చేయాలని అదేవిధంగా కనీస వేతన చట్టాన్ని, అమలు చేయాలని, రాబోవు మూడు సంవత్సరాలలో భవిష్యత్ కార్యాచరణ కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులు సమస్యల మీద పోరాడాడు దానికోసం, సమస్యలు ఒక వేదికను కార్యచరణను రూపొందించుకునే దానికి ఈ మహాసభలు జరుపుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.



ఈ మహాసభలలో రాబోయే రోజుల్లో భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించబోతున్నమని కార్మికులందరూ, అంగన్వాడీలు, స్కీం వర్కర్లు, సీఐటీయూ అనుబంధ సంఘాలు పనిచేస్తున్న అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలని ఈ మహాసభల సందర్భంగా తెలియజేస్తున్నామని తెలిపారు. పట్టణంలో ఎల్ఐసి, ఆర్టీసీ, మున్సిపాలిటీ, విద్యుత్, అంగన్వాడి, ఏకలవ్య నగర్ ప్రాంతాలలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, మహేష్, సిఐటియు గౌరవ అధ్యక్షులు కొప్పోలు డేవిడ్ రాజు, అంగన్వాడి యూనియన్ నాయకురాలు రాధమ్మ, సిపిఎం పార్టీ నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కావలి వారి ఆధ్వర్యంలో సోమవారం మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం జరిగింది. జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

మాదకద్రవ్యాలకు బానిసలైతే జీవితం నాశనం అవుతుందని సూచించారు. విద్యా కమిటీ చైర్మన్ సుందరయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యా పట్ల పూర్తి శ్రద్ధ వహించాలన్నారు. మా యొక్క ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆదర్శవంతమైన జీవనానికి అలవాటు పడాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు సరిగా చదువుకుంటున్నారో లేదో, ఇతర వ్యవహారాలకు ఆకర్షణకు లోనవుతున్నారా అనే అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు సమాజానికి మంచి వ్యక్తులుగా తయారు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు హరినారపరెడ్డి, న్యాయవాది పువ్వాడ ప్రసాద్, ఏఎస్ఐ హరిబాబు, సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, పాఠశాల హెచ్ఎం వింజవాలి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మర్రిపల్లిలో గ్రామ సభ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మర్రిపల్లి గోపసముద్రం గ్రామంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తాహసిల్దార్ శివకృష్ణయ్య సోమవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల ఒక గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించి వాటికి శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒక నెలలో ఒక గ్రామంలో నాలుగు పర్యాయాలు అధికార యంత్రాంగం పర్యటించి రీ సర్వే సమస్యలతో పాటు రెవెన్యూ ఇతర సమస్యలకు సత్వర పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార కోసం అధికార యంత్రాంగమే ప్రజల ముంగిటికీ వస్తున్నందున ఈ గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీ కార్యాలయంలో అమరజీవి వర్ధంతి



**వింజమూరు, మేజర్ న్యూస్ :** వింజమూరు పంచాయతీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్పంచి ఎన్.సుజనా ఈఓ కె.రామారావువుల ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. మన జిల్లా వాసులు అంతటి ఘనకార్యాన్ని సాధించడం మన అదృష్టమని వారన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు ఎన్.రాయుడు చంద్ర రాము, భువన వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 43 అర్జీలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ ఎం.శ్రీలక్ష్మి పాల్గొని అర్జీ దారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. నిర్దేశించిన గడువులోపు అన్ని సమస్యలకు పరిష్కారాలను అందించాలని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 1, టిడ్కో హౌసింగ్ 7, టౌన్ ప్లానింగ్ 10, రెవెన్యూ 7, ఇంజనీరింగ్ 16, పబ్లిక్ హెల్త్ 1, ఆప్కాస్ 1, మొత్తం 43 వినతులను కమిషనర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈఈలు శేషగిరిరావు, అనిల్ కుమార్, పట్టణ ప్రణాళికా విభాగం డీసీపీ రఘునాథ రావు, డాక్టర్ జియా మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై సిబ్బందికి శిక్షణ నేడు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఉంటుందని వైద్యాధికారి మురళీధర్ తెలిపారు. ఈనెల 21, 22, 23 తేదీలలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు వాలంటీర్లు శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం

## కార్యదర్శిగా అమరా శివ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగంలో పొదలకూరు పట్టణానికి చెందిన యువకుడు అమరా శివకి పార్టీ కేంద్ర కార్యాలయం చోటు కల్పించింది. రాష్ట్ర మాజీమంత్రి,జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత సహకారంతో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శిగా నియామకం కావడం జరిగింది. దీంతో వీరికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని తీర్చేదానిలో ముందుంటూ, పార్టీ కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా చురుకుగా పాల్గొంటూ పార్టీకి సేవ చేస్తున్న తరుణంలో పార్టీ అధిష్టానం విద్యార్థి విభాగంలో కీలకమైన బాధ్యతను అప్పగించింది. ఈ మేరకు జిల్లాస్థాయిలో వైకాపా విద్యార్థి విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా **మేజర్‌న్యూస్**తో మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ అండగా ఉంటామని అన్నారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా చేస్తామని అమరా శివ పేర్కొన్నారు.

## సొసైటీ కార్యాలయంలో అమరజీవి వర్ధంతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో అమరజీవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరజీవి తెలుగు భాష మాట్లాడేవారికి ప్రత్యేకమైన రాష్ట్రం కావాలని పోరాడినటువంటి యోధుడన్నారు. ఆయన ప్రాణ త్యాగంతో ఈ రాష్ట్రం సాధ్యమైందని ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి ఆయన ఆశయ సాధన కృషి చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో మేకల రమణయ్య సిబ్బంది వై.శ్రీనివాసులు రెడ్డి రాధా మణిరత్నం తదితరులు ఉన్నారు.

## 18న కార్పొరేషన్ సర్వసభ్య అత్యవసర సమావేశం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ సర్వసభ్య అత్యవసర సమావేశం ఈనెల 18వ తేదీ ఉదయం 10:30 గంటలకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ అధ్యక్షతన జరుగుతుందని ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి మేయర్ పదవికి ఈనెల 14వ తేదీ రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించి ఉన్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ మేయర్ రాజీనామా పత్రాన్ని తగు చర్యలు నిమిత్తం నగరపాలక సంస్థ కమిషనర్‌కు పంపి ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 నందలి సెక్షన్ 92(1) ప్రకారం మేయర్ స్రవంతి రాజీనామా చేసిన విషయాన్ని ఆమోదం కొరకు కార్పొరేషన్ వారి ముందు ఉంచడం జరిగిందని తెలియజేశారు.

## మర్రిపాడులో అమరజీవి వర్ధంతి వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసినటు వంటి సేవలను మరొకసారి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసిల్దార్ అనిల్ కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రం చేస్తాం : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్వర్గీయ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆయన నడయాడిన ప్రదేశంలో నివాళులర్పించడం గొప్ప విషయమని రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు డా.పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం నెల్లూరులో జిల్లాలోని జువ్వలదిన్నె గ్రామంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్లా అజీజ్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తో కలిసి ఘన నివాళులర్పించారు. అనంతరం పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో మంత్రి మాట్లాడుతూ.. జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో గతంలో చర్చించడం జరిగిందని నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరింత వివరంగా చర్చించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలలో ముఖ్యమంత్రి తో కలిసి పాల్గొనవలసి ఉన్నదని ఆయన తెలిపారు. ఆయన నిరాహార దీక్ష చేసిన 58 రోజులు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని అమరావతిలోని సిఆర్డిఏ పరిధిలో ఏర్పాటు చేయుటకు 6.8ఎకరాలు కేటాయించడం జరిగిందని పనులు పూర్తి కాబోతున్నాయని తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడడానికి తొలి అడుగు వేసి పొట్టిశ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు అయ్యారన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ఈరోజు పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించడం ఇది రెండోసారి జరిగిందని రెండవది జువ్వలదిన్నె కావటం సంతోషదాయకమన్నారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగం తెలుగువారి ఆత్మగౌరవం కోసం జరిగిందన్నారు. విదేశాలలో ఉన్న తెలుగువారు తల ఎత్తుకునే విధంగా చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల వారి సమానత్వం కోసం పాటుపడ్డారన్నారు. గ్రామాల అభివృద్ధి ఆయన చిరకాల వాంఛ, కోరిక అని తెలిపారు. పొట్టి శ్రీరాములు స్మారకార్థం అమరావతిలో 6.8 ఎకరాలలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారని దానికి స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్‌గా పేరు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు మహోన్నతమైన వ్యక్తి అని అందరికీ ఆరాధ్య దాయకమని అన్నారు. 58 రోజులపాటు ప్రత్యేక రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణం గావించుకున్నారని అన్నారు. ఆయన స్మరకార్థం అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ దిగ్గజమని నగరాల అభివృద్ధికి ఆవిరాళ కృషి చేస్తున్నారన్నారు. జువ్వల దీన్నె లో కోటి 90 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతోపాటు గ్రామస్తులు కోరిక మేరకు అనువైన చోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయుటకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జువ్వల దిన్నెలో ప్రతీ ఏటా నిర్వహించే పొట్టిశ్రీరాములు జయంతి, వారిదంతులకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ.. అమరజీవి వర్ధంతి రోజున జువ్వలదిన్నెకి రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఆయన పేరుతో ఆయన నడియాడిన ప్రదేశంలో లైబ్రరీ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఆఫీసర్ల అభ్యున్నతికి అమరజీవి ప్రాణత్యాగం చేశారన్నారు. పబ్లిక్ సర్వీస్‌లలో ఆఫీసర్లు అందరూ ప్రజల కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జువ్వలదిన్నె సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన తెలిపారు. పొట్టిశ్రీరాములు స్మారక భవనం నిర్వహిస్తున్న ప్రకాష్, నాగేశ్వరరావు లు పలు వివరాలు సబ దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం 288 కోట్లతో ఏర్పాటు చేసిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు మంత్రి పొంగూరు నారాయణ స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి వంశీకృష్ణ, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# అమరజీవికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిన ఎస్పీ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు వారి చిత్రపటానికి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి స్మృతులు, సేవలను ఉద్బోధిస్తూ ప్రేమా, వినయం, సేవ, నిస్వార్థతలు మూర్తిభవించిన, స్వరూపమే శ్రీ పొట్టి శ్రీరాములు అని, దృఢ సంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఇలాంటి దులసంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి జన్మించిన స్థలంలో మనందరం విధులు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా స్వాతంత్రానంతరం ప్రత్యేక రాష్ట్రం అనే కఠోర నిర్ణయం, ఆశయ సాధన కొరకు నిరాటంకంగా దీక్ష చేసిన మహనీయుడు అమరజీవన్నారు. తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి తనను తాను బలిదానం చేసుకున్న త్యాగమూర్తని, వారి త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుందని, వారి చేసిన కృషి, దీక్ష ఫలితమే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏవో చంద్రమౌళి, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు, ఇతర పోలీసు అధికారులు, డీపీఓ సిబ్బంది పలువురు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

# కర్మకాండల భూమిని కాపాడండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చంద్ర పడియ గ్రామంలోని వాగు పోరంబోకు భూమిని ప్రజావసరాల నిమిత్తం గ్రామానికి చెందిన వారు కర్మ కాండల నిర్వహణకు వదిలిన స్థలమును ఆ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆక్రమించి తన భూమిలోకి కలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సోమవారం గ్రామానికి చెందిన చావా నాగేశ్వరరావు తహసిల్దార్‌కు ప్రజా విజ్ఞప్తుల దినంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహసిల్దార్ వెంటనే వీఆర్వోనుఆ ప్రాంతానికి పంపి ఆక్రమాలను అడ్డుకున్నారు. వెంటనే అక్కడినుండి ఆక్రమనదారుడు వెళ్లిపోయాడని వీఆర్వో తెలిపారు. తదుపరి రికార్డులను పరిశీలించి వాస్తవాలను గుర్తించి ఆ స్థలాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ఇన్‌చార్జ్ మేయర్‌గా రూప్ కుమార్ యాదవ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ మేయర్‌గా రూప్ కుమార్ యాదవ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పదవికి పొట్లూరి స్రవంతి ఆదివారం రాజీనామా చేసిన కారణంగా ప్రభుత్వం మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ నిర్దేశాల మేరకు డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్‌కు ఇన్‌చార్జ్ మేయర్‌గా బాధ్యతలను కేటాయిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి అందజేసిన నివేదిక మేరకు రూప్ కుమార్ యాదవ్‌కు మేయర్ బాధ్యతలు కేటాయించామని, శాశ్వత మేయర్ ఎంపిక అయ్యేంతవరకు ఆయన ఇన్‌చార్జ్ మేయర్‌గా బాధ్యతలు కొనసాగిస్తారని ఉత్తర్వులలో ప్రకటించారు.

## ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు సార్లు సందర్శన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూపరమైన సమస్యలతో పాటు ఇతర శాఖల సమస్యలను పరిష్కారం చేసే దిశగా శాశ్వత పరిష్కారం కొరకు ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు సార్లు సందర్శన అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల తహసిల్దార్ స్వప్న తెలియజేశారు. సోమవారం ఆమె **మేజర్‌న్యూస్‌**తో మాట్లాడారు. బ్రహ్మదేవి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ అన్నారు. 16 ,23, 30 తేదీల్లో అధికారుల బృందం శాఖల వారీగా గ్రామానికి వచ్చి సమస్యల పైన ప్రజల నుంచి, రైతుల ద్వారా సమస్యల పైన దరఖాస్తు స్వీకరించి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపిస్తామని తహసిల్దారు పేర్కొన్నారు. అవకాశాన్ని ప్రజలు రైతులు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.

# జాగ్రత్త సుమా.. గీత దాటితే వేలం పాటే

- ఆక్రమణదారులకు అధికారులు మాస్ వార్నింగ్
- బజారు వీధిలో ఆక్రమణలు తొలగింపు
- సర్పంచ్, ఎస్ఐ, సెక్రటరీలు పర్యవేక్షణ
- ఆర్టీసీ బస్టాండ్‌లో ఆవరణంలో ఉచిత పార్కింగ్
- హర్షం వ్యక్తం చేసిన ప్రజానీకం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూర్ పట్టణంలో ఇబ్బందికరంగా మారిన ట్రాఫిక్ సమస్యకు స్థానిక పంచాయతీ అధికారులు, పోలీసులు మార్గం సమగం చేశారు. రాపూరు ప్రధాన బజార్ వీధిలో రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలువచేసిన వస్తువులను తొలగించడమే కాకుండా రోడ్డు మార్గంకు అడ్డంగా ఉన్న దుకాణాలకు సంబంధించిన ఆక్రమణలను కూడా అధికారులు పోలీసులు సంయుక్తంగా తొలగించారు. రాపూరు గ్రామపంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం వెంకట రాజేష్ పర్యవేక్షణలో స్థానిక పంచాయతీ సెక్రెటరీ కవిత తమ సిబ్బందితో కలిసి ఆక్రమణలను సోమవారం తొలగించారు. అన్ని దుకాణాలకు ముందుగా పంచాయతీ సిబ్బంది మార్కింగ్ వేసి మార్కింగ్ దాటి వస్తే వస్తువులను స్వాధీన పరుచుకొని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉంచి వేలం వేయడం జరుగుతుందని పోలీసులు పంచాయితీ కార్యదర్శి ఆక్రమణదారులకు ఘాటు హెచ్చరికలు చేశారు. గీత దాటితే వేలంపాట రెడీ.. జాగ్రత్తగా ఉండండి, ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా అమ్మకాలు చేసుకోండి అని రాపూరు సర్పంచి భూపతి జయమ్మ రాపూరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకట్ రాజేష్, గ్రామపంచాయతీ సెక్రెటరీ కవిత తదితరులు దుకాణదారులకు సూచించారు. వివిధ సరుకులు కొనుగోలు కోసం ఇతర ప్రాంతాల నుంచి దుకాణాలకు వచ్చే వాహనదారులకు ఉచిత పార్కింగ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు తమతమ వాహనాలను స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఉచితంగా పార్కింగ్ చేసుకునేందుకు డిఎం అనిల్ కుమార్ సంపూర్ణ సహకారం అందించారని, ఈ మేరకు డిఎంతో చర్చించి పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేశారు. ప్రజలంతా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఉచితంగా వాహనాలను లాక్ వేసి పార్కింగ్ చేసుకోవాలని ఎస్ఐ వెంకట రాజేష్ సూచించారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న పరిస్థితులు తమ దృష్టికి తీసుకుని వస్తే వెంటనే బాధ్యతలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ వెంకటరాజేష్ తెలిపారు. రాపూరు పట్టణంలో నెలకొనియున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపించిన స్థానిక సర్పంచ్, ఎస్ఐ, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులపై సర్వత్ర ప్రశంసల హర్షం వ్యక్తం అవుతుంది. అదేవిధంగా వాహనాలు నడిపే వ్యక్తులు ఎవరైనా సరే మద్యం సేవించి నడిపితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ రాజేష్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

- 800 కోట్ల పెట్టుబడితో ఫిబ్రవరిలో శంఖుస్థాపనకు సన్నాహాలు
- ఇఫ్కో కిసాన్ సెజ్ లో పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర కేబినెట్‌లో చర్చ
- బుచ్చిరెడ్డి పాళెంలో 8.5 కోట్లతో మెయిన్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తాం
- ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనతో కోవూరు నియోజకవర్గ నిరుద్యోగ సమస్యకు పరిష్కారం
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సారధ్యంలో కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది
- బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో కర్మ కృతువుల భవన నిర్మాణానికి భూమిపూజ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు

# ఆసక్తి చూపుతున్న పారిశ్రామికవేత్తలు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మనిషి మరణించాక చేసే కర్మ కృతువులు ఆత్మీయత, అనుబంధాలకు నిదర్శనమని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణం 12వ వార్డులో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి కైలాస భూమికి అనుసంధానంగా కర్మ కాండలు నిర్వహించే భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో శిథిలావస్థకు చేరిన కర్మ కృతువులు నిర్వహించే భవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి ఆయన 25 లక్షలు ఎంపి లాడ్స్ నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కర్మ కృతువులు లాంటి అత్యవసర పనుల కోసం ఎంపి లాడ్స్ నిధులు అందచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బుచ్చి పట్టణ మెయిన్ రోడ్డు నిర్మాణానికి రూ. 8.5 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని, 800 కోట్ల పెట్టుబడితో రెండు మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ఫిబ్రవరిలో శంఖుస్థాపన చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని అభినందిస్తూ 2 వేల 700 ఎకరాలున్న ఇఫ్కో సెజ్‌లో పారిశ్రామిక అభివృద్ధి గురుంచి రాష్ట్ర కేబినెట్‌లో చర్చ జరిగిన విషయాన్ని ఎంపి వేమిరెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనతో కోవూరు నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అభిస్తాయనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చొరవను ఎంపీ వేమిరెడ్డి ప్రశంసించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తున్నప్పుడు తాను గుర్తించిన ప్రధాన సమస్యల్లో స్మశాన వాటికల సమస్య ఒకటన్నారు. కోవూరు నియోజకవర్గంలో చాలా గ్రామాలలో ఇప్పటికి స్మశాన వాటికలు లేవని, కొన్ని చోట్ల కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక చాలా గ్రామాలలో స్మశాన వాటికలకు స్థల కేటాయింపులు ఎంపి వేమిరెడ్డి సహకారంతో సిఎస్ఆర్, ఎంపి లాడ్స్ నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక బుచ్చి పట్టణంలో జరిగిన రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి పనుల గురించి వివరించారు. బుచ్చి పట్టణంలోని ఇస్కపాళెం రోడ్డు, మంగలి కట్ట ప్రాంతాలలోని స్మశాన వాటికలలో కాంపౌండ్ వాల్స్ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. గాంధీనగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న కర్మ కృతువుల భవన నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ. ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, టీడీపీ గౌరవాధ్యక్షులు టంగుటూరి మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు. వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్‌లతో పాటు కౌన్సిలర్లు, టీడీపీ యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు కారణజన్ములు : వేమిరెడ్డి దంపతులు

- పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది
- కుల వివక్ష, అంటరానితనం పై అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త
- త్యాగాలకు చిరునామాగా మారిన పొట్టి శ్రీరాములు
- ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ప్రాణ త్యాగం చేసి అమరజీవిగా చరిత్రికెక్కిన పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని వేమిరెడ్డి దంపతులు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని చెన్నూరు రోడ్డులో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు అమరజీవి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్ రెడ్డి.. పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవం కోసం 1952లో నాటి మద్రాసు నగరంలో 58 రోజుల నిరాహార దీక్ష ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు మహోన్నత వ్యక్తిత్వాన్ని ఆయన కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు అసాధారణ త్యాగం, ఆయన నిబద్ధతలను ప్రశంసించారు. గాంధీ ప్రేరణతో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్ళడానికి కూడా వెనుకాడని శ్రీరాములు ధీరత్వాన్ని ఆమె కొనియాడారు. కుల వివక్ష, అంటరానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్తగా పొట్టి శ్రీరాములుని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. త్యాగాలకు చిరునామాగా మారిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, ఎంవి శేషయ్య, టీడీపీ గౌరవాధ్యక్షులు టంగుటూరి మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్‌లతో పాటు కౌన్సిలర్లు, టీడీపీ యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

